
తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి
సోమవారం
18 మార్చి 2024
పేజీలు : 08





# నేటి నుంచి పది పరీక్షలు

- పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు
- జిల్లా వ్యాప్తంగా 109 కేంద్రాలు
- 19,302 మంది విద్యార్థులు, విద్యార్థినీలు పరీక్షలు రాయనున్నారు
- పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్



నల్లగొండ బ్యూరో , మార్చ్ 18(జనం సాక్షి)

జిల్లా వ్యాప్తంగా నేటి నుండి ఏప్రిల్ 2 వరకు పదవ తరగతి పరీక్షలు జరగనున్నాయి. అందుకు జిల్లా అధికారులు సర్వం సిద్ధం చేశారు. జిల్లా వ్యాప్తంగా 109 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా, 19,302 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. పరీక్ష రాసే వారిలో బాలురు 10 వేల073, బాలికలు 09,229 మంది ఉన్నారు. విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకునేలా అధికారులు ఆర్టీసీ బస్సులు నడపనున్నా రు. పరీక్ష కేంద్రాల్లో నిరంతర విద్యుత్ సరఫరాతో పాటు వైద్య సిబ్బందిని, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచేలా చర్య లు తీసు కున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తుతో పాటు 144 సెక్షన్‌ను అమలు చేయనున్నారు. పరీక్ష సమయంలో జీరాక్స్ సెంటర్లను మూసివేయించనున్నారు. పరీక్షలు ఉదయం 9:30గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు కొనసాగుతాయి. మాస్ కాపీయింగ్‌కు తావులేకుండా ప్రతీ 20 మంది విద్యార్థులకు ఒక ఇన్విజిలేటర్‌ను నియమించారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా 6 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు తనిఖీలు నిర్వహించనున్నాయి. ఒక్కో బృందంలో రెవెన్యూ డిపార్ట్మెంట్ తోపాటు, ఎంఈఓ , మిగతా 2లో..





## ఘనంగా కిడ్జ్ ప్లే స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోని విద్యానగర్ నందు గల కిడ్జ్ ప్లే స్కూల్ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. చిన్నారుల నృత్య ప్రదర్శనలు, ప్రత్యేక వేషధారణలతో అలరించారు. సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులతో కలిసి పేరెంట్స్ కూడా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ ఉజ్వల్ మాట్లాడుతూ జీ చానల్ వారి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా చిన్నారుల కోసం తమ పాఠశాలలో ప్లే వే మెథడ్ లో బోధన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరంకు అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైనట్లు తెలిపారు. తమ పాఠశాలలో లిమిటెడ్ సంఖ్యలో అడ్మిషన్లు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ నిత్య , స్కూల్ ఇన్చార్జ ఉత్తేజ్, స్వప్న, నితీష, స్వప్న, స్వాతి, పేరెంట్స్ తదితరులు పాల్గొన్నారు.






## లోకసభ ఎన్నికలు సజావుగా జరిగేందుకు సహకరించాలి

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్

- పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తో కలిసి సమావేశం

వార్తా మెయిన్‌ల్లో

## వైభవంగా జలబిందెల గ్రామోత్సవం



వార్తా 2లో..

## మీ సేవకుడిగా ముందుకు వస్తున్న.. పొద్దుటూరి నాగేశ్వరరావు..

### నా విజయానికి కారణమైన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు..

**ఇల్లందు మార్చి 17 (జనంసాక్షి):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణంలో ఆర్యవైశ్య సంఘం మండల కమిటీ అధ్యక్ష ఎన్నికలలో పొద్దుటూరి నాగేశ్వరరావు విజయం పొందాడు. హెూరాహెూరీగా జరిగిన ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష పోటీలో ప్రొద్దుటూరి నాగేశ్వరరావు, గౌరిశెట్టి కృష్ణ పోటీలో పాల్గొనగా మొత్తం ఓట్లు 517 పోలవ్వగా పొద్దుటూరి నాగేశ్వరరావుకి 289 ఓట్లు రాగా, గౌరిశెట్టి కృష్ణ కి 228 ఓట్లు పోల్ అయినా కారణంగా మొత్తం 61 ఓట్ల మెజారిటీతో గౌరిశెట్టి కృష్ణ పై పొద్దుటూరి నాగేశ్వరరావు విజయం పొందాడు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ.. నేను కోరిన వెంటనే నా మీద ఎంతో నమ్మకం ఉంచి నన్ను గెలిపించిన ప్రతి ఆర్యవైశ్యులకి మిగతా 2లో..



# నేటి నుంచి పది పరీక్షలు

సూపరింటెండెంట్, సబ్ ఇన్‌స్పెక్టర్ ఉంటారు.సిబ్బంది, విద్యార్థులు పాటించవలసిన నియమాలు... పరీక్ష సిబ్బంది తప్పనిసరిగా ఫొటో ఐడీకార్డును ధరించాలి.విద్యార్థులు హాల్‌టికెట్‌ను తీసుకుని పరీక్షకు హాజరుకావాలి.జవాబు పత్రంలోని ప్రతీ పేజీపై హాల్‌టికెట్ నంబరు తప్పనిసరిగా రాయాలి. విద్యార్థులు, సిబ్బంది సెల్‌ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్ష కేంద్రంలోకి తీసుకురాకూడదు.పరీక్ష సమయం పూర్తయ్యే వరకు విద్యార్థులు, సిబ్బంది పరీక్ష కేంద్రాన్ని విడిచి వెళ్లకూడదు.

**పరీక్షలకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు. . .**
**డిఇఓ బొల్లారం బిక్షపతి**

పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రభుత్వం కట్టుదిట్ట చర్యలు తీసుకుంది. అన్ని పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాల నిఘాలో ప్రశ్నపత్రాలు తెరిచేలా ఏర్పాట్లు చేస్తున్నాం. ఈసారి పరీక్షలకు 7 పేపర్లకు కుదించారు. అన్ని మండలాల్లో ఎంఈవోల ఫోన్ నెంబర్లను హెల్ప్‌లైన్ నెంబర్లుగా ఏర్పాటుచేశా రు. జిల్లాస్థాయిలో డీఈవో నెంబరు 9849909123 సమాచారం అందజేయవచ్చు. అదేవిధంగా పరీక్షల సహాయ కమిషనర్ ఫోన్ నెంబరు 7989819053ను కూడా అందుబాటులో ఉంచాం. జిల్లా వ్యాప్తంగా 109 పరీక్ష కేంద్రాల్లో 109 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 109మంది డిపార్ట్‌మెంటల్ అధికారులు, 1600 మంది ఇన్విజిలేటర్లు, 6 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు ఏర్పాటు చేశాం.

## మీ సేవకుడిగా ముందుకు వస్తున్న.. పొద్దుటూరి నాగేశ్వరరావు..

పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుకున్నారు. మీకు సేవ చేసే అవకాశం నాకు ఇచ్చినందుకు మీ ప్రేమ అనురాగాలను మరువలేనని ఇకనుంచి ఆర్యవైశ్య సంఘంలో ఏ కార్యక్రమం జరిగిన నేను ముందుండి నా వంతు బాధ్యత నిర్వహిస్తానని, నేను చేయబోయే ప్రతి కార్యక్రమంలో ఆర్యవైశ్యులలో అనుభవం కలిగిన పదిమంది వ్యక్తులను అనుసరించి వారి సలహాలను తీసుకొని అందరికీ అనుకూలంగా ఉండే విధంగా పని చేస్తానని తెలియజేశారు. నేను చేయబోయే ప్రతి కార్యక్రమంలో మీ పూర్తి సహాయ సహకారాలు నాకు అందించాలని కోరారు. తన విజయానికి కారకులైన వారికి కృతజ్ఞతలు తెలియజేయడంతో పలువురు ఆర్యవైశ్యులు తన విజయం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## ఎన్నికల కోడ్ అమల్లోకి

**హోర్డింగ్లు, పోస్టర్లు, ఫ్లెక్సీలు, వివిధ రాజకీయ నాయకుల విగ్రహాలకు వస్త్రాలను కప్పిస్తున్నా అధికారులు**




పెన్ పహాడ్ , మార్చి 17 (జనం సాక్షి) : కేంద్ర ఎన్నికల సంఘం సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో మండలంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని జిల్లా అంతటా శనివారం మధ్యాహ్నం 3 గంటల నుంచి జూన్ 15 వరకూ ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందని ఆదివారం అధికారులు, సిబ్బంది అప్రమత్తమాయ్యారు. వెంటనే రాజకీయ పార్టీల ప్రకటనలకు సంబంధించిన హోర్డింగ్‌లు, బ్యానర్లు తొలగించారు. మండలంలోని 29 గ్రామపంచాయతీలలో ఎక్కడ కూడా ఎటువంటి ఫ్లెక్సీలు, గోడలపై ప్రచారంకు సంబంధిచిన రాతలు లేకుండా చుడాలని అధికారులను, సిబ్బందిని ఆదేశించారు.అలాగే ప్రభుత్య కార్యాలయాల్లో కేవలం దేశ నాయకుల చిత్రపటాలు మాత్రమే ఉంచి మిగిలిన ఫోటోలను తొలగించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మహీందర్ రెడ్డి, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఏపీఓ రవి, పంచాయతి సెక్రటరీ శివ , పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సర్వ సిద్ధం

పెన్ పహాడ్ , మార్చి 17 (జనం సాక్షి) : మండలంలో(నేటి )నుంచి ప్రారంభంకానున్న పదో తరగతి వార్షిక పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేశామని అదేవిధంగా 18 .3. 2024 సోమవారం నుండి 2.4. 2024 వరకు జరగబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు మండలంలో రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశాము, అందులో ఒకటి జెడ్ పి హెచ్ ఎస్, పెన్ పహాడ్ పరీక్షా కేంద్రం నందు 230 మంది విద్యార్థులు, ఎంపీపీయఎస్ పెన్ పహాడ్ పరీక్ష కేంద్రం నందు 95 మంది మొత్తం 325 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు, అని మండల విద్యాధికారి రవి ఆదివారం తెలిపారు.ఈ పరీక్షలు ఉదయం 9 గంటల 30 నిమిషాల నుంచి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల వరకు నిర్వహించబడును విద్యార్థులందరూ గంట ముందుగానే ఉదయం 8:30 గంటల లోపు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలి అన్నారు.ఈ రెండు పరీక్ష కేంద్రాలలో 17 మంది ఇన్విజిలేటర్లు ,ఇద్దరూ చీఫ్ సూపర్డెంట్లు ,ఇద్దరు డిపార్ట్మెంట్ల అధికారులు ,ఇద్దరు సిట్టింగ్ స్క్వాడ్లు ,పరీక్షల విధుల కు కేటాయించారని తెలిపారు. అదేవిధంగా రెండు పరీక్ష కేంద్రాలలో సీసీ కెమెరాలు, సరిపోను బెంచీలు, మంచినీటి సౌకర్యం, విద్యుత్తు, టాయిలెట్ సౌకర్యం కల్పించడం జరిగింది అన్నారు.రెండు పరీక్ష కేంద్రాలు గ్రామపంచాయతీ సిబ్బంది సహకారంతో పరిశుభ్రంగా చేయించామని ప్రారంభమయ్యే ఈ పబ్లిక్ పరీక్ష కేంద్రాలలో 144 సెక్షన్ అమలులో ఉంటుంది అన్నారు.అదేవిధంగా జిరాక్స్ సెంటర్ లను మూసివేయమని అన్నారు.ఈ రెండు సెంటర్లలో మెడికల్ ఆఫీసర్ సహకారంతో మెడికల్ సిబ్బంది మరియు అత్యవసర మందులు ఏర్పాటు చేయాలని తెలిపినారు. ఈ రోజు పరీక్ష కేంద్రాలను మండల తహసీల్దార్ మహేందర్ రెడ్డి, అలాగే ఎంపీడీవో వెంకటేశ్వర్లు పరిశీలించినారు అన్నారు...

## వైభవంగా జలబిందెల గ్రామోత్సవం

**జై శ్రీరామ్ నామస్మరణతో మారుమోగిన యాగశాల**



**కోదాడ టౌన్ మార్చి 17 ( జనంసాక్షి )**

పట్టణంలోని శ్రీ కోదండ రామాలయం పునర్నిర్మితమై పలు దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్ట మహెూత్సవం శనివారం ప్రారంభమైంది.రెండవ రోజైన ఆదివారం సీత లక్ష్మణ సమేత శ్రీ కోదండ రాముడు,అన్నపూర్ణ సమేత బోలాలింగేశ్వర స్వామి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి,శ్రీ వేంకటేశ్వర స్వామి, శ్రీకృష్ణుడు తదితర దేవతా మూర్తుల విగ్రహాలను సర్వాంగ సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు.పట్టణంలోని నాభిశిల బొడ్రాయి నుండి మహిళా భక్తులు నూతన బిందెలతో జలాన్ని తీసుకొని శోభాయాత్రగా రామ్మూర్తి నగర్ లోని యాగశాల వద్ద దేవతా మూర్తుల విగ్రహాలకు జలదివాసం కన్నుల పండుగగా నిర్వహించారు.వేద పండితులు బొర్ర వాసుదేవా చార్యుల ఆధ్వర్యంలో పుణ్యాహవాచనం, రక్షాబంధన్,అగ్ని మధనం,అగ్నిప్రతిష్టపన, జలాధిహాసనం తదితర కార్యక్రమాలను నిర్వహించారు.యాగశాలలో ఏర్పాటుచేసిన హెూమ గుండాల వద్ద 200కు పైగా జంటలు యాగ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రతిష్ట చేయబోయే విగ్రహాలకు భారీ సంఖ్యలో ప్రజలు హాజరై జలాభిషేక కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ ధర్మకర్తలు నాగు బండి.రంగా,నాగు బండి.రంగనాథ్, నందగోపాల్,అరవింద్ ప్రతిష్ట నిర్వహణ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే పోదేం వీరయ్యకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలి

**-పినపాక కాంగ్రెస్ మండల అధ్యక్షులు గోడిశాల రామనాథం**

**బికాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకులకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్**

**పినపాక, మార్చి 17 (జనంసాక్షి):**

మాజీ ఎమ్మెల్యే పోదేం వీరయ్యకు అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పదవి ఇవ్వడంపై పినపాక కాంగ్రెస్ మండల అధ్యక్షులు గోడిశాల రామనాథం ఆదివారం అసహనం వ్యక్తం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలంలోని ఏడూళ్ల బయ్యారం క్రాస్ రోడ్ లో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని 40 సంవత్సరాలుగా ఉన్న మాజీ ఎమ్మెల్యే పోదేం వీరయ్యకు తనలాంటి వారికి కట్టబెట్టే పదవి ఆయనకు కట్టబెట్టడంపై రాష్ట్ర పార్టీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకి ఎన్నో సంవత్సరాల నుండి తను సేవలు చేసుకుంటూ వస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం తన సీనియార్టీని దృష్టిలో పెట్టుకొని గౌరవప్రదమైన పదవి ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఎన్నో కార్యక్రమాలు మాజీ ఎమ్మెల్యే పోదేం వీరయ్య చేపెట్టారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం డబ్బులను ఎరచూపిన పార్టీని నమ్ముకుని ఉన్న ఏకైక వ్యక్తి మాజీ ఎమ్మెల్యే పోదేం వీరయ్య అని అన్నారు. ప్రజలను కాంగ్రెస్ పార్టీ వైపు నడిపించిన వారిలో ముఖ్యమైన పాత్ర పోషించారని తెలిపారు. అటువంటి ఉన్నత భావాలు కలిగిన వ్యక్తిపై కాంగ్రెస్ ప్రభుత్వం చిన్న చూపు చూడటం సబబు కాదన్నారు. మాజీ ఎమ్మెల్యే పోదేం వీరయ్యకు ఎమ్మెల్సీ ఇచ్చి, మంత్రి పదవి కట్ట బెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఉడుముల లక్ష్మారెడ్డి, గట్ల శ్రీనివాస్ రెడ్డి, కొండేరు సంపత్, పడిగి బద్రి, కొంపెల్లి నాగేష్, పూజారి సాయిబు తదితరులు పాల్గొన్నారు.



# పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**కోదాడ డివిజన్ లో 17 పరీక్ష కేంద్రాలు**

**పరీక్షకు హాజరుకానున్న 3285 మంది విద్యార్థులు**

**విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా పరీక్షా కేంద్రాల్లో అన్ని వసతులుబీ ఎంఈఓ.సలీం షరీఫ్**



**కోదాడ టౌన్ మార్చి 17 (జనంసాక్షి):**

కోదాడ డివిజన్ లోని కోదాడ అనంతగిరి చిలుకూరు మునగాల నడిగూడెం మండలాల్లో నేటి సోమవారం నుండి ప్రారంభమయ్యే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు పరీక్ష కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆ మండలాల విద్యాధికారి సలీం షరీఫ్ పేర్కొన్నారు. ఐదు మండలాల్లో 17 సెంటర్లలో మొత్తం 3285 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కానునట్లు తెలిపారు. వీరిలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 1715, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు 1570 ఉన్నట్లు పేర్కొన్నారు. మండలాల వారీగా కోదాడ మండలంలో 17 ప్రభుత్వ పాఠశాలలు 26 ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయన్నారు. ఇందులో ప్రభుత్వ పాఠశాలల నుండి 656 మంది విద్యార్థులు, ప్రైవేట్ పాఠశాలల నుండి1442 విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నట్లు తెలిపారు.10 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతగిరి మండలంలో ఏడు ప్రభుత్వ పాఠశాలల నుండి 197 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నట్లు తెలిపారు.అనంతగిరి మండలంలో ప్రవేట్ పాఠశాలలు లేవని మొత్తం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులేనని వీరిలో సగం మంది త్రిపురవరం సెంటర్ లో మిగతావారు కోదాడ సెంటర్లలో పరీక్షకు హాజరు కానునట్లు తెలిపారు.నడిగూడెం మండలంలో 11 ప్రభుత్వ పాఠశాలలు ఒక ప్రైవేట్ పాఠశాల ఉందని వీటిలో ప్రభుత్వ పాఠశాలల నుండి 310 మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాల నుండి ఆరుగురు విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నట్లు తెలిపారు. నడిగూడెంలో రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.మునగాల మండలంలో 11 ప్రభుత్వ పాఠశాలలు 4 ప్రైవేట్ పాఠశాలల ఉన్నాయని ప్రభుత్వ పాఠశాలల నుండి 297 మంది విద్యార్థులు, ప్రైవేట్ పాఠశాలల నుండి 54 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానునట్లు తెలిపారు.మునగాలలో రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. చిలుకూరు మండలంలో ఎనిమిది ప్రభుత్వ పాఠశాలలు ఒకటి ప్రైవేట్ పాఠశాల ఉందని ప్రభుత్వ పాఠశాలల నుండి 255 మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాల నుండి 68 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు తెలిపారు. చిలుకూరు మండలంలో రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ప్రతి పరీక్ష కేంద్రానికి చీఫ్ సూపరిన్డెంట్, డిపార్ట్మెంట్ అధికారి ప్రతి 20 మంది విద్యార్థులకు ఒక ఇన్విజిలేటర్ ను నియామకం చేసినట్టు తెలిపారు.పరీక్షా కేంద్రాల్లో ఎవరికీ సెల్ఫోన్ అనుమతి లేదని అధికారులకు కూడా సెల్ఫోన్ అనుమతి లేదని చెప్పారు విద్యార్థులు భయాందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసేందుకు ఏర్పాట్లు చేశామన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే మట్టా రాగమయి







కల్లూరు, మార్చి 17(జనం సాక్షి)
మండల పరిధిలోని ఎర్రబోయినపల్లి, లింగాల గ్రామానికి చెందిన పలు కుటంబాలను సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమై కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ఆదివారం పరామర్శించారు. లింగాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవరపల్లి శ్రీను కుమారుడు దేవరపల్లి వంశీ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాదులోనీ కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్య చికిత్సలు చేయించుకున్నారు. అనంతరం లింగాల గ్రామంలో విశ్రాంతి తీసుకుంటు న్నారు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే మట్టరాగమై లింగాల గ్రామానికి చేరుకొని వంశీని పరామర్శించి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా అనారోగ్యంతో బాధపడుతున్న మట్టారి మధుసూదన్ రావు అని పరామర్శించి ఆరోగ్య విషయాలు అడివి తెలుసుకున్నారు. ఎర్ర బోయినపల్లి గ్రామానికి చెందిన ములగ అప్పారావు కుమారుడు నాగేంద్ర వివాహం సందర్భంగా జరిగిన సత్యనారాయణ స్వామి వ్రతం పూజా కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎర్రబోయినపల్లి గ్రామానికి చెందిన శింగి శాల కమలమ్మ దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని చిత్రపటాన్నికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. ఇదే తరుణంలో గ్రామానికి చెందిన బీరవెల్లి రాములు మృతి చెందిన సమాచారం తెలుసుకొని పార్టీ శ్రేణులతో కలిసి రాములు భౌతికయని సందర్శించి పూలమాలవేసి నివాళు లర్పించి కుటుంబ సభ్యులకు సంతాప సానుభూతి తెలియజేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మట్టా రాగమైతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు బుక్కా కృష్ణవేణి,ఏనుగు సత్యంబాబు, భాగం ప్రభాకర్, దేవరపల్లి మంగపతి రావు, ఎనుముల రాము,నల్లగట్ల పుల్లయ్య, దేవరపల్లి శ్రీను, ములగ అప్పారావు, నల్లగట్ల పుల్లయ్య, పొత్రు శ్రీనివాసరావు, షేక్ తురాభ్ అలి,పి నగేష్, ఎం రామకృష్ణ, అర్ శ్రీ నివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## సేవాలాల్ కప్ విజేత సింగరేణి

**కారేపల్లి, మార్చి17(జనంసాక్షి):**
ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం రెండు జిల్లాల స్థాయి కికెట్ విజేతగా సింగరేణి మండలజట్టు నిలిచింది. గోరు బంజారా క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సేవాలాల్ కఫ్ లో సత్తా చాటిన సింగరేణి మండల జట్టు మొదటి స్ధానంలో నిలిచింది. విజేతగా నిలిచిన సింగరేణి జట్టుకు నిర్వాహకులు రూ.50 వేల నగదుతో పాటు కఫ్‌ను అందజేశారు. విజేతగా నిలిచిన సింగరేణి జట్టును పలువురు అధికారులు, నాయకులు అభినందనలు తెలిపారు.

## పార్లమెంట్ ఎన్నికల కోడ్ నేపథ్యంలో తనిఖీ కేంద్రాలు ఏర్పాటు




మణుగూరు, మార్చి 17 (జనంసాక్షి):
పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పినపాక నియోజకవర్గం లో మూడు చోట్ల ఎస్ ఎస్ టి చెక్ పోస్టు ఏర్పాటు చేసామని మణుగూరు తహసీల్దార్ రాఘవరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మణుగూరు, పినపాక మండలం లో చెక్ పోస్ట్ ఏర్పాటు చేశారు. ఎన్నికల నియమ నిబంధనలు అనుసరించి నగదును తీసుకువెళ్లాలని సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ జైపాల్ రెడ్డి, పోలీస్ సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి దంపతులు



**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
జిల్లా కేంద్రంలోని సదాశివరెడ్డి ఫంక్షన్ హాల్ లో బీఆర్ఎస్ నాయకులు బైరు వెంకన్న గౌడ్ కుమారుని వివాహ వేడుక ఆదివారం ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి కుటుంబ సమేతంగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. బైరు ఇంట వివాహ వేడుకకు బీఆర్ఎస్ శ్రేణులు తరలివచ్చి నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## వెంటనే మూత్రశాలలు ఏర్పాటు చేయాలి

### తీవ్ర ఇబ్బంది పడుతున్న జిల్లా పరిషత్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు

### సమస్యను పరిష్కరించాలని స్థానిక ఎమ్మెల్యే ను వినతి పత్రం అందజేసిన ఏబీవీపీ నాయకులు

దేవరకొండ జనంసాక్షి మార్చి 17
దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ కు ఏబీవీపీ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఏబీవీపీ నాయకులు మాట్లాడుతూ దేవరకొండ పట్టణంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో
మూత్రశాల సౌకర్యం లేకపోవడంతో గత ఆరు నెలలుగా ఆడపిల్లల పరిస్థితి దయనీయంగా మారిందని,ఈ విషయంపై పాఠశాల యాజమాన్యంతో చర్చించిన, దేవరకొండ ఎంఈఓ కి వినతి పత్రం సమర్పించిన ఫలితం లేకుండా పోయిందని అన్నారు. పాఠశాల విద్యార్థినిలు సమస్యలకు గురై కొన్ని రోజులు పాటు దేవరకొండ బస్టాండ్లో ఉన్నటువంటి సులభ్ కాంప్లెక్స్ ను ఆశ్రయించారని,అదేవిధంగా రేపటి నుండి జరగబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్ష కొరకు ఈ పాఠశాలలో సెంటర్ ఉండడంతో విద్యార్థులు మరింత ఇబ్బందికి గురయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఈ విషయం పట్ల పలు మార్లు విద్యాధికారులకు వినతిపత్రాలు అందజేసిన కూడ ఆధికారులు పట్టించుకోలేదని, ఈ సమస్య పట్ల మీరు త్వరగా స్పందించి వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి లింగాల రాకేష్, యలమల గోపీచంద్, యశ్వంత్, త్రినేత్రం,రాము తదితరులు పాల్గొన్నారు.



# మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కై పోరాటం

## మాదిగ జెఏసి వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి




పినపాక మార్చి 17 (జనం సాక్షి):
తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కులగణ చేస్తామని ప్రకటించిన దృష్ట్యా గణన అనంతరం మాదిగల జనాభా దామాషా ప్రకారం ఎస్సీ వర్గీకరణ చేసి మాదిగలకు 12 శాతం రిజ్వేషన్లు కల్పించాలని మాదిగ జెఏసి వ్యవస్థాపకులు,తొలి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి డిమాండ్ చేశారు. ఆదివారం ఏడూళ్ళ బయ్యారం క్రాస్ రోడ్ నందు జరిగిన మాదిగల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య ఆతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పిడమర్తి రవి మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్లను వర్గీకరించి మాదిగలకు న్యాయం చేయాలని పోరాడుతున్నట్లు తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డిమాండ్ చేసిన విధంగా మాదిగలకు ఏడు శాతం కల్పిస్తే నష్టం జరుగుతుందని చెప్పారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో మాదిగల జనాభా 12 శాతం ఉందన్నారు. ఎస్సీ వర్గీకణపై సుప్రీం కోర్టు తీర్పును అనుసరించి మాదిగ జెఏసి కార్యాచరణ తీసుకుంటుందని పిడమర్తి రవి స్పష్టం చేశారు. ఈనెలలో రాష్ట్ర వ్యాప్తంగా ఆత్మీయ సమ్మేళనాలు పూర్తి చేసి ఈ నెల 30 వ తేదిన సంగారెడ్డి మాదిగలతో బహిరంగ సభ నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ సభకు ముఖ్య అతిధిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆహ్వానిస్తామని చెప్పారు. త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి పార్టీ మాదిగల ఓట్లను కొల్లకొట్టేందుకి ఎస్సీ వర్గకరణ అంశాన్ని ఎత్తుకుందని విమర్శించారు. వంద రోజుల్లో వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చిన బిజెపి పదేళ్లుగా అధికారం చెలాయిస్తూ ఎన్నికల సమయంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వర్గీకరణకు మద్దతు పలుకుతున్నరని ఎద్దేవా చేశారు. వర్గీకరణ బిల్లును పార్లమెంట్ లో ప్రవేశపెట్టి న్యాయం చెయ్యాల్సిన ప్రధాన మంత్రి వర్గీకరణ కు హామీ ఇవ్వటమేమిటని పిడమర్తి ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి పార్టీని ఓడించాలని మాదిగలకు పిడమర్తి రవి పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో మాదిగ జెఏసి పినపాక నియోజకవర్గం ప్రతినిధి తోకల శ్రీను,సోంపల్లి తిరుపతి సోంపల్లి శ్రీను గోగు వెంకటేశ్వర్లు తోకల సతీష్ కొప్పుల రవి తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా పోరాటమే

## భగత్ సింగ్ కి ఇచ్చే నిజమైన నివాళి

**ఖమ్మంటౌన్, మార్చి 17 (జనంసాక్షి):**
మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా పోరాటమే భగత్ సింగ్ కి ఇచ్చే నిజమైన నివాళి అని , యువత అధ్యయనం చేయాలి అని కట్ చేయడం లేకపోతే పిడివాదం వైపుకు వెళ్తారని డివైఎఫ్ఐ రాష్ట్ర మాజీ నాయకులు ఎం సుబ్బారావు అన్నారు.స్థానిక సుందరయ్య భవనంలో డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా అధ్యక్షులు మద్దాల ప్రభాకర్ అధ్యక్షతన భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన స్టడీ సర్కిల్లో ఎం సుబ్బారావు ప్రసంగించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ 93వ వర్ధంతిని పురస్కరించుకొని భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎం సుబ్బారావు మాట్లాడుతూ ఆనాడు స్వతంత్ర ఉత్సవంలో భగత్ సింగ్ బ్రిటిష్ వారితో పోరాటం చేస్తూనే మతోన్మాదం మీద పోరాటం చేశారని ఆయన సందర్భంగా గుర్తు చేశారు. సామ్రాజ్యవాదులను, మతోన్మాదులను దేశం నుంచి తరిమికొట్టాలని భగత్ సింగ్ అప్పుడే పిలుపునిచ్చారని ఆయన అన్నారు. నేను నాస్తికుని ఎలా అయ్యాను అనే బుక్కులు ఆయన మతోన్మాదం గురించి వివరించినట్లు ఈ బుక్కులు నేటి యువకులు అందరూ చదవాలని సందర్భంగా యువతకు పిలుపునిచ్చారు. నేటి యువత భగత్ సింగ్ ఇచ్చే నిజమైన నివాళి ఏమిటంటే మతోన్మాద శక్తులను ఈ దేశం నుంచి తరిమికొట్టి లౌకిక శక్తుల్ని రాజ్యాంగాన్ని కాపాడుకోవటమేనని ఆయన సందర్భంగా పిలుపునిచ్చారు. నేటి యువత బాగా అధ్యయనం చేయడం ద్వారానే సమాజాన్ని మార్చే అవకాశం ఉందని, లేదంటే ఈ పిడివాదం వైపు కొట్టుకుపోయే ప్రమాదం ఉందని అందుకే యువత బాగా అధ్యయనం చేయాలని ఆయన సందర్భంగా యువతకు సూచన చేశారు.ఈ స్టడీ సర్కిల్ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్



మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ బిజెపి భావజాలు నేటి యువతను చందస భావాల వైపు తీసుకెళ్తుందని, శాస్త్రీయ దృక్పథంతో శాస్త్రీయ భవాలతో యువత ముందుకు రావాలని సైన్స్ని విశ్వాసంలో తీసుకోవాలని ఆయన వివరించారు. మూఢనమ్మకాలు ,మత విశ్వాసాలు, చందస భావాలవైపు యువతను తీసుకెళ్తూ మధ్యయుగం కాలం నాటిక భారతదేశంలో తీసుకెళ్తున్నారని ఆయన అన్నారు. అందుకే యువత బిజెపి ఆర్ఎస్ఎస్ భావజాలం వ్యతిరేకంగా ఉద్యమించాలని, మతోన్మాద శక్తులను దేశం నుంచి తరిమి కొట్టాలని అని సందర్భంగా యువతకు పిలుపునిచ్చారు.ఈ స్టడీ సర్కిల్ లో జిల్లా నాయకులు చింతల రమేష్, సత్తెనపల్లి నరేష్, కూరపాటి శ్రీను, గుమ్మ ముత్తారావు, పొన్నం మురళి ,జక్కంపుడి కృష్ణ, భూక్య ప్రసాద్,రాజ్ కుమార్, దివ్యల వీరాంజనేయులు, వెంకట్, హుస్సేన్ రావు,చింటూ, రమణ, నరేష్, పుష్పరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ఎస్సి పరీక్షలు నిర్వాహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి మండల విద్యాధికారి చత్రునాయక్

నేరేడుచర్ల (జనంసాక్షి):
నేరేడుచర్లలో మూడు ఎస్ఎస్సి పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి చత్రు నాయక్ తెలిపారు. నేరేడుచర్ల జడ్పిహెచ్ఎస్, ప్రగతి విద్యాలయం,శ్రీవాణి ఇంగ్లీష్ మీడియం నేరేడుచర్ల లో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. జడ్.పి.హెచ్.ఎస్ నేరేడుచర్ల సెంటర్లో 230 ,ప్రగతి విద్యాలయంలో 220,శ్రీవాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 189 మంది విద్యార్థిని, విద్యార్థులు ఈనెల 18 నుండి ఏప్రిల్ 2 వరకు పరీక్షలు రాస్తున్నారని తెలిపారు.పైన పేర్కొనబడిన మూడు సెంటర్లకు ముగ్గురు సిఎస్,ముగ్గురు డిపార్ట్మెంట్ ఆఫీసర్లు ,ముగ్గురు సీటింగ్స్ స్క్వాడ్, హెల్త్ సిబ్బంది మూడు సెంటర్లకు కలిపి 39 మంది ఇన్విజిలేటర్లను నియమించినట్లు చెప్పారు.విద్యార్థులు పరీక్షలు సజావుగా, ప్రశాంతంగా,రాయటానికి అన్ని ఏర్పాట్లను చేశామని, పరీక్షలు ఉదయం 9 గంటల 30 నిమిషాల నుండి 12:30 వరకు జరుగుతాయన్నారు.
చీఫ్ సూపరిండెంట్ గా, బట్టు మధు,సువర్ణ కనకయ్యను నియమించినట్లు తెలిపారు.

## విద్యా కాషాయీకరణకు వ్యతిరేకంగా ఉద్యోగ ఉపాధి

### అవకాశాలకై భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాడుదాం

**రఘునాథపాలెం , మార్చి 17 (జనంసాక్షి):**
23 ఏళ్ళ వయసులో దేశం కోసం నిండు ప్రాణాలను అర్పించిన భగత్ సింగ్, రాజ్ గురు,సుఖ్ దేవ్, ల 93 వ వర్ధంతి సందర్భంగా విద్యా కాషాయీకరణకు వ్యతిరేకంగా ఉద్యోగ ఉపాధి




అవకాశాలకై విద్యార్థి, యువకులు భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాడాలని మార్చి 23న భగత్ సింగ్ వర్ధంతి సభలను విస్తృతంగా జరపాలని పి వై ఎల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జాటోత్ ప్రేమ్ సింగ్, ఎన్ వి రాకేష్ పిలుపునిచ్చారు. స్థానిక రఘునాథపాలెం మండలం రాంక్య తండా గ్రామంలో పి వై ఎల్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రములో ఉపాధి లేక యువత నిరుద్యోగం తో అల్లాడిపోతుంటే ఉపాధి అవకాశాలు కలిపించకుండా ఉన్న ప్రభుత్వ సంస్థలు అన్ని అమ్ముకుంటు నిరుద్యోగులను రోడ్డు మీదకు లాగి దేశభక్తి ముసుగు, ఉగ్రవాదం బూచి అనే ట్యాగ్ లు మేడలో వేసి విద్వేషాలు రెచ్చగొడుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. గడిచిన పదేళ్ల కాలంలో దేశం అభివృద్ధి చేయకపోగా ఒక వైపు రైతంగా నల్ల చట్టాలు చేసి బడా పారిశ్రామిక, కార్పొరేట్, గుత్త పెట్టుబడి దారులకు దేశాన్ని అమ్ముతు ప్రజనాడిని దారి మల్లించేందుకు మత విద్వేషలు రెచ్చగొట్టే సిఎఎ ఎన్ఆర్సి చట్టాలను తీసుకొస్తున్నారు వీటికి వ్యతిరేకం గా, నూతన జాతీయ విద్యా విధానం -2020 రద్దుకై , పౌరసత్వ సవరణ బిల్లుకు, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు కరణ చేస్తున్న కేంద్ర ప్రభుత్వం విధానాలు వ్యతిరేకంగా స్వేచ్ఛ సమానత్వం కై హిందూ పాసిస్ట్ విధానాలకు వ్యతిరేకంగా విద్యార్థి యువకులు భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాడాలని మార్చి 23న భగత్ సింగ్ వర్ధంతి సభలను విస్తృతంగా గ్రామ గ్రామాన వాడవాడనా జరపాలని వారు పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా సహాయ కార్యదర్శి జెక్కుల భరత్, జిల్లా నాయకులు ధరణ్ కృష్ణ నాయకులు రమేష్ సునీల్ లక్ష్మణ్ బాలు శివ లాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం పార్లమెంటు టికెట్ ఎం.డి జావిద్ కి కేటాయించాలి

## కాంగ్రెస్ కార్యకర్తలు డిమాండ్

ఖమ్మంటౌన్,మార్చి17(జనంసాక్షి)
30 సంవత్సరాల నుండి పార్టీ కోసం అహర్నిశలు కష్టపడిన జావేద్ గతంలో ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం ఉన్నప్పటికీ అధిష్టానం నిర్ణయం మేరకు తన సీటుని త్యాగం చేసి ఉన్నారు. దాని తదనంతర పరిణామాల్లో ఎమ్మెల్సీగా పోటీ చేసే అవకాశం ఉన్న కానీ మరొకసారి అధిష్టానం నిర్ణయం మేరకు ఆగిపోయారు.



ఇప్పుడు కార్పొరేషన్ చైర్మన్ అవ్వడానికి అన్ని విధాలుగా జావేద్ అర్హుడు అయినప్పటికీ మళ్లీ పార్టీ నుంచి అధిష్టానం నుంచి మొండి చేయి ఎదురైంది. కనీసం ఇప్పటికైనా సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఖమ్మం ఎంపీ టికెట్ ని జావేద్కు కేటాయించాలని డిమాండ్ చేస్తున్న ఖమ్మం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు. అలా జరగని పక్షంలో భవిష్యత్తులో జరగబోయే పరిణామాల్ని చవిచూడాల్సి ఉంటుందని హెచ్చరిస్తున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు.

### వారసత్వ భూమిని అక్రమంగా

# విక్రయించిన వారిపై చర్యలు తీసుకోవాలి

### బాధితుడు సిద్ధి శ్రీనివాసరావు

**ఖమ్మంటౌన్, మార్చి 17 (జనంసాక్షి):**
తాతతండ్రుల నాటి నుండి వారసత్వంగా వస్తూ హద్దులు ఏర్పరచుకున్నటువంటి 07-28 ఎకరాల పట్టాభూమి పాస్ బుక్ లోకి ఎక్కింది. ఇంకా హద్దులు కలిగి స్వాధీనంలో ఉన్న 33 కుంటల భూమి పాస్ బుక్ లోకి ఎంటర్ కాలేదని, తప్పుడు డాక్యుమెంట్లతో రిజిస్ట్రేషన్ చేయించి ఇతరులకు విక్రయించిన మొరిమేకల వెంకటనారాయణపై చర్యలు తీసుకోవాలని ఖమ్మం అర్బన్ మండలం, కొత్తగూడెం గ్రామం, 14వ డివిజన్ కు చెందిన సిద్ధి శ్రీనివాసరావు అధికారులను వేడుకున్నాడు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిద్ధి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఖమ్మం అర్బన్ మండలం, కొత్తగూడెం గ్రామం, ధంసలాపురం పరిధిలోని మా తాత తండ్రుల నుండి వారసత్వంగా వస్తున్నటువంటి సర్వే నెంబర్ 230లో ఎ. 07-28 కుంటల పట్టాభూమి ఉన్నది. సరిహద్దులు కలిగి స్వాధీనంలో ఉన్నటువంటి 33 కుంటల భూమి పాస్ బుక్ లోకి ఎక్కని కారణంగా ఆ భూమిని కబ్జా చేసేందుకు మొరిమేకల వెంకటనారాయణ తప్పుడు దృపత్రాలతో మండల అధికారులను తప్పుదోవ పట్టించి, ఫోర్జరీ సంతకాలతో రిజిస్ట్రేషన్ చేయించాడని ఆరోపించారు. ఇట్టి విషయమై వారిపై కేసు నమోదు అయ్యిందన్నారు. వారి ద్వారా నాకు ప్రాణహాని ఉంది అనుక్షణం భయపడుతున్నామన్నారు. మా దగ్గర ఉన్న వారసత్వ భూపత్రాలను పరిశీలించి, అట్టి భూమిని సర్వే చేయించి, మాకు న్యాయం చేయాలని సిద్ధి శ్రీనివాసరావు జిల్లా అధికారులను వేడుకున్నాడు.

## హృదయపూర్వక దన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపిన రాయల నాగేశ్వరరావు

**ఖమ్మం ఆర్సి,మార్చి17(జనంసాక్షి)**
తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పోరేషన్ చైర్మన్ గా నన్ను నియమించినందుకు అఖిల బారత కాంగ్రెస్ పార్టీ అదినాయకత్వానికి మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకి , వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు కి , రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి కి, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అద్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ కి అదేవిధంగా జిల్లా కాంగ్రెస్ నాయకత్వానికి హృదయపూర్వక దన్యవాదాలు కృతజ్ఞతలు.రాష్ట్ర గిడ్డంగుల సంస్ధ చైర్మన్ గా తనను నియమించడంతో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తో పాటు తుమ్మల నాగేశ్వరరావు ని, పోంగులేటి శ్రీనివాసరెడ్డి ని రాయల నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిసి, తనకు పదవి వచ్చేందుకు సహకరించేందుకు వారికి ధన్యవాదాలు తెలియజేశారు..నా నియామకంపట్ల పోన్ ద్వారా సోషల్ మీడియా ద్వారా వివిదమాద్యమాలలో శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ శ్రేణులకు మిత్రులకు , శ్రేయెరీబిలాషులకు మీడియా మిత్రులకీ పేరు పేరునా హృదయపూర్వక దన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.

## పలు కుటుంబాలకు పొంగులేటి ప్రసాద్ రెడ్డి పరామర్శ అండగా ఉంటామని అభయం

ఖమ్మం రూరల్,మార్చి17(జనంసాక్షి)
అనారోగ్యం, వివిధ కారణాలతో ఖమ్మం రూరల్ మండలంలో మృతి చెందిన వారి ఇళ్లకు కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి ఆదివారం వెళ్లి మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. తొలుత సత్యనారాయణపురంలో మెట్ట సుదర్శన్ రెడ్డి, అనుముల రావనరసమ్మ ఇళ్లకు వెళ్లి వారి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళు లర్పించారు. ఆ తర్వాత రెడ్డి పల్లి లో ఉప్పల కృష్ణ, అనుముల కౌసల్యల గృహాల్లో ఓదార్చారు. ఎంవీ. పాలెం లో, కాచిరాజు గూడెంలో పలు కుటుంబాలను పరామర్శించారు. రోడ్డు ప్రమాదానికి గురై.. చికిత్స పొందుతున్న కనకటి నారాయణరెడ్డి ని పరామర్శించారు. ఈ సందర్భంగా పొంగులేటి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. ఎవరూ అధైర్య పడవద్దని.మంత్రి పొంగులేటి శీనన్న అందరికీ అండగా ఉంటారని అభయమిచ్చారు. అర్హులందరికి సంక్షేమ పథకాలు వర్తింప చేస్తారని తెలిపారు.

# కమ్మ మహాజన సంఘం అభినందనలు



**ఖమ్మం అర్బన్, మార్చి17 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో కమ్మ కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు అభినందనలు తెలియచేసిన కమ్మ మహాజన సంఘంఈరోజు కమ్మ మహాజన సంఘం అధ్వర్యంలో ఖమ్మం నగరంలోని స్వర్ణ భారతి కమ్మ వారి కళ్యాణ మండపంలో తెలంగాణ రాష్ట్రంలో కమ్మ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి రాష్ట్ర వ్యవసాయ,సహకార మార్కెటింగ్, చేనేత-జౌళి శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు కి,రాజ్యసభ సభ్యులు రేణుకా చౌదరి కి, ఇతర రాష్ట్ర,జిల్లా స్థాయి కమ్మ సంఘ నాయకులకు అభినందనలు తెలిపే కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.తొలుత స్వర్గీయ నందమూరి తారకరామారావు కి,చేకూరి కాశయ్య కి,ఇతర కమ్మ మహాజన సంఘ వ్యవస్థాపక నాయకులకు పూల మాలలతో నివాళులు అర్పించడం జరిగింది.అనంతరం కమ్మ మహాజన సంఘ నాయకులు మాట్లాడుతూ కమ్మ కార్పొరేషన్ ఏర్పాటు వల్ల తెలంగాణ రాష్ట్రంలోని పేద, మధ్యతరగతి కుటుంబాల లోని కమ్మ వారి పిల్లలకు విద్య,ఉద్యోగ పరమైన అంశాలలో ఆర్థిక సహాయం అందించడానికి వీలు అవుతుందని తెలిపారు.తుమ్మల నాగేశ్వరరావు రేణుకా చౌదరిగారు చొరవ తీసుకొని కమ్మ కార్పొరేషన్ కు బడ్జెట్ లో నిధులు మంచిగా కేటాయింపు చేయించాలని కోరారు.అదేవిధంగా నిన్న రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ముగ్గురు కార్పొరేషన్ చైర్మన్ లు రాయల నాగేశ్వరావు కి, మువ్వా విజయ బాబు కి మన్నే సతీష్ కుమార్ గారికి అభినందనలు తెలియచేశారు.

# భావనర్ఘురి పుస్తకావిష్కరణ



**ఖమ్మం, మార్చి 17 (జనంసాక్షి):**
ఉపాధ్యాయులు, కవి, రచయిత పొత్తూరి సీతారామరావు రచించిన భావనా ఝురి పుస్తకావిష్కరణ ఖమ్మం గాంధీ చౌక్ లోని సూర్యా ప్లాజా లో ఆదివారం సాయంత్రం జరిగింది. ఈ పుస్తకాన్ని ప్రముఖ కవి దర్భశయనం శ్రీనివాసాచార్య అవిష్కరించారు.తొలి ప్రతిని సీతారామారావు మాతృమూర్తి కి అందించారు. డాక్టర్ కొల్లు వెంకటేశ్వర రావు అధ్యక్షత న జరిగిన ఈ సభలో తులసి రామానుజాచార్యులు పుస్తకాన్ని పరిచయం చేశారు. తండ్రి పొత్తూరి సుబ్బారావు వారసత్వాన్ని పునికి పుచ్చుకున్న సీతారామారావు తన పుస్తకంలో కష్ట జీవుల గురించి కవిత్వీకరించారని అన్నారు. మొత్తం 33 కవితలు సమకాలీన సమస్యలపై రాసినట్లుగా ఉన్నాయన్నారు. అన్నీ సమాజానికి ఉపయోగపడేవిగా ఉన్నాయన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి మువ్వా శ్రీనివాసరావు, కన్నెగంటి వెంకటయ్య, జీవన్, ఎస్వీ ఆర్ పురుషోత్తమ రావు మాట్లాడారు. షఫీ సయ్యద్ వేదిక మీదకు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పుస్తక రచయిత సీతారామారావు, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, కోంద్రు బ్రహ్మం, సుజాత, సుచరిత, కృష్ణ నాగేశ్వరరావు, శ్యామ్, నామా పురుషోత్తం, లెనిన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఈయు అధ్యక్ష, కార్యదర్శులుగా బాబు, వెంకన్న
## డిప్యూటీ ప్రధాన కార్యదర్శులుగా అప్పారావు, రాఘవులు
## 36 మందితో కార్యనిర్వహణ సమితి

**ఖమ్మం అర్బన్,మార్చి17 (జనంసాక్షి):**
ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులుగా ఎస్. బాబు, ఈదురు వెంకన్న ఎన్నికయ్యారు. ఖమ్మం నగరంలోని టిఎన్జీవోస్ ఫంక్షన్ హాల్లో రెండు రోజుల పాటు జరిగిన రాష్ట్ర మహాసభలలో చివరి రోజు నూతన నాయకత్వాన్ని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా కె. పద్మాకర్, -అధ్యక్షులుగా ఎస్. బాబు, కార్యనిర్వాహక అధ్యక్షులుగా ఎండి అహ్మద్ అలీ, ఉపాధ్యక్షులుగా ఎం. వెంకట్ గౌడ్ లు -ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా ఈదరు వెంకన్న, ఉప ప్రధాన కార్యదర్శులుగా పాటి అప్పారావు, జే. -రాఘవులు, ప్రచార కార్యదర్శిగా సి. శంకర్, కోశాధికారిగా జిడి ప్రసాద్ లు ఎన్నికయ్యారు. మొత్తం 36 మందితో -ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యనిర్వహణ సమితిని ఎన్నుకున్నారు. ఈసందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు బాబు, వెంకన్న లు మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా నూతన కమిటీ పని చేస్తుందన్నారు. ఇప్పటికే ఎంప్లాయిస్ యూనియన్ పక్షాన కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని చర్చలు, సంప్రదింపులు జరుపుతామని పరిష్కారం కానప్పుడు పోరాటం తప్పదన్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ అపాయింట్ మెంట్ డేట్ ప్రకటించేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు వస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిది డిఏలు బకాయి ఉందనివాటిని వీలైనంత త్వరలో చెల్లించాలని ఎంప్లాయిస్ యూనియన్ డిమాండ్ చేస్తుందన్నారు.

**ముగిసిన మహాసభలు :**
రెండు రోజుల పాటు అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగిన ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ మూడవ -రాష్ట్ర మహాసభలు ఆదివారం ముగిశాయి. రాష్ట్ర నలు మూలల నుండి ఎంప్లాయిస్ యూనియన్కు ప్రాతినిథ్యం -వహిస్తూ 250 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. రాష్ట్రంలో 95 డిపోలకు ప్రాతినిథ్యం వహిస్తూ ప్రతినిధులు పాల్గొనడం గమనార్హం. మహిళా కార్మికులు హెచ్చు సంఖ్యలో పాల్గొన్నారు. మహాసభలలో చర్చల్లోను మహిళా కార్మికులు పాల్గొని తమ సమస్యలను సంఘం దృష్టికి తీసుకు రావడంలోను, తీర్మానాల విషయంలోను ముందు వరుసలో నిలిచారు. విజయవంతంగా మహాసభలను నిర్వహించిన ఆహ్వాన సంఘానికి, ఏఐటియుసికి కార్మిక ప్రతినిధులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# చదవాలన్న తపనే గోల్డ్ మెడల్ విజేతగా నిలిపింది




సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):చదవాలన్న తపన,ఆరాటం డాక్టర్ బంటు కృష్ణను గోల్డ్ మెడల్ విజేతగా నిలిపిందని తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధరావత్ మోతిలాల్ నాయక్ అన్నారు. జర్నలిజంలో పీహెచ్డీ పూర్తి చేసి డాక్టరేట్ పట్టా తోపాటు రాష్ట్ర స్థాయిలో సూర్యాపేట గుర్తింపు పొందేలా గోల్డ్ మెడల్ ను కూడా సాధించి రాష్ట్ర గవర్నర్ తమిళ్ సై చేతుల మీదుగా అందుకున్న సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ బంటు కృష్ణను తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు.అవిరళ కృషితో అసాధ్యాన్ని జర్నలిస్టు కృష్ణ సుసాధ్యం చేశాడని, విమర్శలను విజయాలుగా మలుచుకుని ఇంత పెద్ద ఘనతను సాధించారని ఆయన ప్రశంసించారు. మాటలు ఎందరో చెప్తారని, కొందరు మాత్రమే ఆచరణలో పెట్టి గమ్యానికి చేరుకుంటారని, అలాంటి వారిలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మాదిరిగా ఆయన బాటలోనే నడుస్తున్న డాక్టర్ బంటు కృష్ణ విద్యా రంగంలో అగ్ర శిఖరాన్ని చేరుకోవడం మన అందరికీ గర్వకారణం అన్నారు.ఈ సన్మాన కార్యక్రమంలో తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం అసోసియేట్ ప్రెసిడెంట్, గెజిటెడ్ ఉపాధ్యాయులు ధరావత్ వస్త్రం నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి కుర్ర బగ్గులాల్ నాయక్, సూర్యాపేట డివిజన్ ఉపాధ్యక్షులు బానోతు లింగ నాయక్, సర్పంచ్ ధరావత్ రవి నాయక్, లారీ అసోసియేషన్ అధ్యక్షులు భూక్య ఉపేందర్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు రెడ్యానాయక్, పెన్ పహాడ్ మండల ప్రధాన కార్యదర్శి సక్కునాయక్, రాంజీ నాయక్, లాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మరులకు నామినేటెడ్ కార్పొరేషన్ పదవులు కేటాయించాలి

## వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు

**కొండమల్లేపల్లి మార్చి 17 జనంసాక్షి :**
కుమ్మరులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి నామినేటెడ్ పదవులు కెటాయించాలని కొండమల్లేపల్లి వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు దేవరకొండ నియోజకవర్గం కుమ్మరి శాలివాహన సంఘం అధ్యక్షులు తోటపల్లి కిరణ్ అన్నారు ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కుమ్మరుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆదివారం దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతి పత్రం అందించాలని తెలిపారు ఈ సందర్భంగా వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత 75 సంవత్సరాలలో తెలంగాణలో కుమ్మరులకు ఏనాడు కూడా చట్టసభలలో చోటు దక్కలేదని అన్నారు కుమ్మరులు ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా వృత్తిపరంగా విద్యాపరంగా ఉద్యోగ పరంగా చాలా వెనుకబడిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు కుమ్మరులకు చట్టసభలలో స్థానం కల్పిస్తే మా కులం యొక్క వెనుకబాటును మాకు జరిగే నష్టాన్ని మాకు కావలసిన కోరికలను చట్టసభలలో నిరూపించుకోవడానికి మా గొంతును వినిపించుకోవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మా కులానికి నామినేటెడ్ పోస్టులు ఇస్తామని ముఖ్యమంత్రి తెలిపారని గుర్తు చేశారు కుమ్మరులు ఇటీవల జరిగిన ఎమ్మెల్యే ఎన్నికలలో రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ గెలుపుకు అధిక మొత్తంలో పని చేశారని గుర్తు చేశారు మా కులాన్ని గుర్తించి కార్పొరేషన్ లో పదవులు కల్పిస్తే వచ్చే పార్లమెంటు ఎన్నికలలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి సహకరిస్తామని ఈ సందర్భంగా గుర్తు చేశారు కుమ్మరులకు నామినేటెడ్ కార్పొరేషన్ పదవులు ఇవ్వాలని కుమ్మర వృత్తిదారులకు వ్యక్తిగత రుణాలు ఇవ్వాలని ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించాలని కుమ్మరులను బీసీ బీ నుండి బీసీఏ కేటగిరీలో చేర్చాలని కుమ్మర్ల అన్ని రకాల వృత్తిదారులకు వృత్తిపరమైన జీవోలు సక్రమంగా అమలయ్యేలా చూడాలన్నారు గ్రామ దేవాలయాలలో కుమ్మరులనే పూజారులుగా నియమించి గౌరవ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు కుమ్మరి వృత్తిదారులకు నెలకు 4000 రూపాయల పెన్షన్ ఇవ్వాలని ప్రతి మండల కేంద్రంలో సంఘ భవనాలు నిర్మించాలని కుమ్మరులకు కుమ్మరి శాలివాహన కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షుడు ఎలిమినేటి సాయి, కొండమల్లేపల్లి మండల అధ్యక్షుడు ఏరుకొండ రాము,మాజీ ఎంపిటిసి లు ఘనపురం వెంకటేశ్వర్లు,బొడ్డుపల్లి సైదులు,మాడుగుల యాదగిరి,నాయకులు బొడ్డుపల్లి శంకర్,తోటపల్లి వెంకటయ్య,బొడ్డుపల్లి మల్లేష్,ఏరుకొండ తిరుపతయ్య,గణపురం యాదయ్య,నెల్లికంటి దామోదర్,మేడిపల్లి జంగయ్య,ఏరుకొండ సైదులు,తోటపల్లి శ్రీనివాస్,ఏరుకొండ సురేష్, ఏడుకొండ మల్లేష్,తదితరులు పాల్గొన్నారు.



## బండ్రు శోభారాణికి హార్దిక శుభాకాంక్షలు

### యువజన కాంగ్రెస్ నాయకులు ముద్దసాని వెంకటేష్ గౌడ్

**ఆత్మకూర్(ఎం) మార్చి 17 (జనంసాక్షి)**



తెలంగాణ రాష్ట్ర ఉమెన్స్ కోఆపరేటివ్ డెవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ గా నియమితులైన బండ్రు శోభారాణికి హార్దిక శుభాకాంక్షలు తెలిపిన పల్లెర్ల గ్రామ కాంగ్రెస్ యువజన నాయకులు ముద్దసాని వెంకటేష్ గౌడ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమెన్స్ కోఆపరేటివ్ కార్పోరేషన్ చైర్మన్ గా శోభారాణిని నియమించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కి ధన్యవాదాలు తెలిపారు.

## ఎంబీసీ చైర్మన్ జరిపిటి జైపాల్ శుభాకాంక్షలు తెలిపిన వడ్డెర సంఘం నాయకులు



**మర్రిగూడ, మార్చి 17, జనంసాక్షి:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఎంబిసి చైర్మన్ గా నియమించబడ్డ జరిపిటి జైపాల్ వారి నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపిన వడ్డెర సంఘం నాయకులు, ఈ కార్యక్రమంలో వడ్డెర్ల ఆత్మగౌరవ భవన సముదాయ ట్రస్ట్ చైర్మన్ జరిపిటి సత్యనారాయణ రాజు , డైరెక్టర్లు ఎత్తరి అత్తయ్య , గండికోటహరికృష్ణ , వరికుప్పల ముత్యాలు, ఓర్సు కృష్ణ,అశోక్ ,శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## పటేల్ రమేష్ రెడ్డిని ఘనంగా సన్మానించిన నాయకులు కార్యకర్తలు

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
జిల్లాను పర్యాటక రంగంగా తీర్చిదిద్దేందుకు తన వంతు కృషి చేస్తానని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ గా నియమితులైన సందర్భంగా ఆయనను పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ తనను తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి చైర్మన్ గా నియమించిన సిఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తనపై నమ్మకంతో ఇచ్చిన పదవికి న్యాయం చేస్తానని అన్నారు. ఇది సామాన్య కార్యకర్తకు దక్కిన గౌరవంగా భావిస్తున్నానని తెలిపారు. ఇందుకు సహకరించిన రాష్ట్ర మంత్రులు సీతక్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా కాంగ్రెస్ పార్టీ గెలుపుకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు.



### రేషన్ డీలర్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షునిగా ఊకె శేఖర్ రావు

## ముచ్చటగా మూడోసారి ఏకగ్రీవం

### రేషన్ డీలర్ల సంక్షేమమే తన ధ్యేయం




**టేకులపల్లి, మార్చి 17 (జనం సాక్షి):**
టేకులపల్లి మండలానికి చెందిన లక్ష్మీపురం గ్రామవాసి డీలర్ల సంఘం సంక్షేమానికి పాటుపడుతూ జిల్లా వ్యాప్తంగా రేషన్ డీలర్ల మన్ననలు పొందుతూ వారి సమస్యల్లో వెన్నంటూ నడుస్తున్న ఊకే శేఖర్రావుని రాష్ట్ర కార్యవర్గం ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రేషన్ డీలర్లు జిల్లా అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం బుర్గంపాడు మండలం మొరంపల్లి బంజరు వద్ద శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ నందు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రేషన్ డీలర్స్ సంక్షేమ సంఘము జిల్లా అధ్యక్షుల ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలలో జిల్లా అధ్యక్షులుగా ఊకే శేఖర్ రావును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఇదివరికి రెండు సార్లు జిల్లా అధ్యక్షులు గా చేసిన ఊకే శేఖర్ రావు మూడో సారి కూడా ఏకగ్రీవంతో హ్యాట్రిక్ సాధించడం విశేషం. దీంతో రాష్ట్ర కార్యవర్గంతో పాటు వివిధ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నలుమూలల నుండి రేషన్ డీలర్లు భారీగా చేరుకొని ఆయన ఎన్నికను ఏకగ్రీవంగా హర్షద్వానాల మధ్య ఎన్నుకున్నారు. పలువురు అభినందనలు తెలుపుతూ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో ఎన్నికల అధికారిగా మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి వెంకట నారాయణ, ములుగు జిల్లా అధ్యక్షులు జె రవి, ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి సంధ్య రెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోని డీలర్స్ అందరు పాల్గొన్నారు.

## సాధనతో ఏదైనా సాధ్యం



**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
అక్షర ఫౌండేషన్–సూర్యాపేట ఆధ్వర్యంలో సుధాకర్ పీవీసీ కంపెనీ, సూర్యాపేట వారి సౌజన్యంతో ఆదివారం సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ఎన్జీవోస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు యాస రాంకుమార్ రెడ్డి పరీక్ష సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టపడి చదివితే మంచి భవిష్యత్తు ఉంటుందని, సాధనతో ఏదైనా సాధించవచ్చని తెలిపారు. అన్ని అవకాశాలను విద్యార్థులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పలు ప్రభుత్వ పాఠశాలల్లోని పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అక్షర ఫౌండేషన్ అధ్యక్షులు ఉప్పు నాగయ్య, బత్తుల దామోదర్ రెడ్డి, రుద్రంగి కాళిదాసు, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్స్ శమంతక మణి, పుండరీక చారి, ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య, కృష్ణయ్య, ఏవీఎం ప్రిన్సిపాల్ ఫాతిమా, నరాల తిరుమలరెడ్డి, బత్తుల ఉపేందర్, జటంగి ముత్తయ్య ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల సమన్వయ లోపంతో ఏర్పడిన నీటి సమస్య

**చిలుకూరు, మార్చి 17(జనంసాక్షి):**



మండలంలోని జెర్రిపోతులగూడెం గ్రామంలో గ్రామ పంచాయితీ, ఆర్.డబ్ల్యూ.ఎస్ మిషన్ భగీరథ అధికారుల మధ్య సమన్వయ లోపంతో గ్రామంలో తీవ్రంగా నీటి సమస్య ఏర్పడిందని కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు అంబటి మోహన్ రావు అన్నారు. ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత నెల రోజులుగా రెండవ వార్డు, ఆరవ వార్డు, ఏడవ వార్డు, పదకొండవ వార్డులలో త్రాగునీరు మరియు మానవ కార్యకలాపాలకు గ్రామపంచాయితి ట్యాంకర్ అందించే నీరు సరిపడా నీరందక గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. మండల కేంద్రానికి చివరి గ్రామమైన జెర్రిపోతుల గూడెంనకు గత రెండు సంవత్సరాలుగా మిషన్ భగీరథ నీరు ఈ గ్రామానికి అందకపోవడం గమనార్హం. ఈ విషయంపై అంబటి మోహన్ రావు ఆ ఊరి గ్రామస్తులు గతంలో గ్రామ కార్యదర్శి, మిషన్ భగీరథ వాటర్ ఆపరేటర్ శ్రీకాంత్ కు పలుమార్లు విన్నవించారు అయినా సమస్య తీరలేదు. ఈ ఏడాది ఎండల తీవ్రత అధికంగా ఉంటాయని వాతావరణ అధ్యయనాలు పేర్కొనగా, ఇప్పటికే ఎండ తీవ్రత పెరగడం, భూగర్భ జలాలు తగ్గడం, వలన త్రాగు నీటి ఎద్దడి సమస్య గ్రామంలో తీవ్రతరం అవుతుండడంతో కొందరు గ్రామస్తులు ఈ విషయాన్ని భగీరథ ఏ.ఈ సిధార్థ దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయంపై ఏ.ఈ సిధార్థ మాట్లాడుతూ ఇప్పటివరకు ఈ విషయం నా దృష్టికి తీసుకు రాలేదు. ఇకపై నీరు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇప్పటికైనా గ్రామపంచాయితి అధికారులు,మిషన్ భగీరథ అధికారులు, ప్రజా ప్రతినిధులు క్షేత్ర స్థాయిలో తక్షణం స్పందించి తాగునీటి సమస్యలను పరిష్కరించాలని ఆ గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

## 10 పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

### మండల విద్యాధికారి - సలీం షరీఫ్

**చిలుకూరు, మార్చి17(జనం సాక్షి):**



సోమవారం నుండి నిర్వహించే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు మండల పరిధిలో రెండు సెంటర్లలో నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి సలీం షరీఫ్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల నుండి 255 మంది గ్లోబస్ పాఠశాల నుండి 68 మంది పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు. వైద్య శాఖ నుండి ఏ.ఎన్ఎంలు అందుబాటులో ఉంటారని అన్నారు. కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని పరీక్ష కేంద్రాలు సీసీ కెమెరా నిఘా లో ఉంటాయని అన్నారు. పరీక్షా కేంద్రంలో సెల్ ఫోన్లు నిషిద్ధమన్నారు. పరీక్షా సమయం కాగానే ఇతరులు కానీ పరీక్ష సిబ్బంది గానీ బయటకు లోపలకు తిరిగే ఆస్కారం లేదని తెలిపారు. విద్యార్థులు సకాలంలో హాల్ టికెట్ తో పరీక్షా కేంద్రాల వద్దకు చేరుకొని ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలన్నారు. యూనిఫామ్ ధరించి పరీక్షా కేంద్రాలకు హాజరు కావద్దని సూచించారు.

## 28న కోదాడ బార్ అసోసియేషన్ ఎన్నికలు

**కోదాడ, రూరల్ ,17(జనంసాక్షి)**



కోదాడ బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికలను ఈనెల 28వ తేదీన నిర్వహించనున్నారు. రాష్ట్ర బార్ కౌన్సిల్ ఆదేశాల మేరకు నూతన కార్యవర్గ ఎన్నిక కోసం సోమవారం నుండి ఎన్నికల ప్రక్రియ ప్రాంభించనున్నారు. ఎన్నికల ప్రక్రియ నిర్వహణ కోసం సీనియర్ న్యాయవాది వేజెళ్ళ రంగారావు ను ఎన్నికల అధికారిగా నియమించారు. సహాయ ఎన్నికల అధికారులుగా న్యాయవాదులు షేక్ జానీపాషా, ఆవుల మల్లికార్జున రావు లను నియమిస్తూ బార్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం లో తీర్మానించారు. ఎన్నికల ప్రక్రియ లో భాగంగా సోమవారం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసి, ఈనెల 19న నామినేషన్ల స్వీకరణ చేపట్టనున్నారు. 21న నామినేషన్లు పరిశీలన అనంతరం అదే రోజు సాయంత్రం అర్హత కలిగిన నామినేషన్లు వివరాలు ప్రకటించనున్నారు. 22 న మధ్యానం 3 గంటల వరకు నామినేషన్లు ఉపసంహరణ గడువు వుందని, అనంతరం సాయంత్రం ఐదు గంటలకు పోటీలో ఉండే అభ్యర్థుల వివరాలు ప్రకటించనున్నారు. ఈనెల 28వ తేదీన ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు పోలింగ్ నిర్వహించి, మధ్యానం 3 గంటల నుండి కౌంటింగ్ ప్రక్రియ నిర్వహించి, గెలుపొందిన వారికి వివరాలు ప్రకటించనున్నారు. ఈ ఎన్నికల ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు బార్ అసోసియేషన్ న్యాయవాదులు తమకు సహరించాలని ఈ సందర్భంగా ఎన్నికల అధికారులుగా నియమితులైన ప్రధాన ఎన్నికల అధికారి వేజెళ్ల రంగారావు, సహాయ ఎన్నికల అధికారులు షేక్ జానీపాష, ఆవుల మల్లికార్జున్ లు కోరారు.

## రైతుల ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించాలి :సిపిఐ డిమాండ్

**నేరేడుచర్ల (జనంసాక్షి):**



ఆరుకాలం కష్టపడి పండించిన పంటకు సరైన గిట్టుబాటు ధర లేక రైతులు ఇబ్బంది పడుతున్నారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దూళిపాల ధనుంజయ నాయుడు విచారం వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన సిపిఐ అనుబంధ సంఘా లైన మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ. లక్ష్మి, ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకుడు కొమ్మరాజు వెంకట్ తో కలిసి నేరేడుచర్ల లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతుల పట్ల వివక్షత చూపుతుందన్నారు. భూగర్భ జలాలు అడుగంటిన రైతులు పంటను కాపాడుకోవడానికి ఎంతో కష్టపడుతున్నారన్నారు. పంట చేతికి వచ్చేసరికి మిల్లర్లు గిట్టుబాటు ధర కల్పించడంలో విఫలమయ్యారని విమర్శించారు. మిల్లర్లు సిండికేట్ వ్యాపారం చేస్తూ రైతుల పొట్ట కొడుతున్నారన్నారు. మిర్యాలగూడ పరిధిలోని రైస్ మిల్లర్లు రైతులను దోచుకుంటున్నారని, క్వింటాల్ కి రూ.300 నుండి రూ.400 కోత పెట్టి రూ.2100 నుండి రూ.2250 ల కు ధాన్యం కొనుగోలు చేస్తున్నారన్నారు. సంబంధిత జిల్లా అధికారులు మిల్లర్లతో మాట్లాడి రైతుల ధాన్యానికి గిట్టుబాటు ధర వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.